www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

చాళుక్య ద్వారము
ADIKAVI NANNAYA UNIVERSITY
For Internal Circulation Only

నన్నయ వాణి

An in-house Weekly Newsletter
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్
Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కె.పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 సంచిక : 40 03-07-2023 పుటలు : 4

మాదకద్రవ్యాల వ్యసనంతో ఉజ్వలభవిష్యత్తు వినాశనం

26th JUNE, 2023
మాదక ద్రవ్యాలను అరికడదాం!
145
District
Rajam

26.06.23 (మీడియాసెల్)

హానికరమైన మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, 'మాదక ద్రవ్యాలు వద్దు - ఉజ్వల భవిష్యత్తు ముద్దు' అనే నినాదంతో ముందుకు సాగాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, ప్రత్యేక అతిథిగా ఏఎస్పీ సబ్ పి.సోమశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. మంచి పుస్తకాలను చదువుతూ సత్ ప్రవర్తనతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని, కలలను అర్థం చేసుకుంటూ వారి గౌరవాన్ని నిలబెట్టే పిల్లలుగా ఎదగాలన్నారు. ఏఎస్పీ సబ్ పి. సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత దిశ, నిర్దేశలు కలిగి ఉండాలని చెప్పారు. ఎటువంటి మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఏదైన సమాచారం తెలిస్తే 14500, 100 నెంబర్లుకు సంప్రదించాలని కోరారు. మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. డిఎస్పీ ఎం. రాంబాబు మాట్లాడుతూ విద్యార్థి దశలో మాదక ద్రవ్యాలకు చాలా దూరంగా ఉండాలని, ఎటువంటి సంఘవిద్రోహ కార్యకలాపాలకు లోనుకాకూడదని అన్నారు. చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను, శిక్షలను వివరించారు. డి.ఆర్.డి.ఎ. సుబ్బలక్ష్మీ మాట్లాడుతూ స్త్రీ సాధికారత కలిగి ఉండాలని, వివిధ పోటీ పరీక్షలకు సమాయుత్తం కావాలని కోరారు. ప్రముఖ న్యూరాలజిస్ట్ డా.జి.రవిరామ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు లోనుకాకుడదని, వాటిప్రభావం మన మెదడుపై ఏ విధంగా ప్రభావం చూపుతుందో ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, రాజానగరం సిఐ కాశీ విశ్వనాథ్, డిగ్రీ కళాశాలల అసోసియేషన్ నాయకులు హబిబ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డా.అలీస్ జాయ్, డా.ఎన్.రాజశేఖర్, డా.ముత్యాలు నాయుడు, డా.ఎస్.రాజ్యలక్ష్మి, డా.ప్రకాష్, డా.అప్పలరాజు, డా.శిరీష, డా.గోపాలకృష్ణ, డా.రాజు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ADIKAVI NANNAYA UNIVERSITY
RAJAMAHENDRAVARAM
UNIVERSITY COLLEGE OF ARTS AND COMMERCE
NATIONAL SERVICE SCHEME
UNIT - II
జాతీయ సేవా పథకం

జియోసైన్సెస్‌లో నైపుణ్యాలు సాధించాలి

MEMORIAL LECTURE SERIES &
SKILL DEVELOPMENT PROGRAM
1st - 3rd July, 2023

01.07.23 (మీడియాసెల్)

జియోసైన్సెస్ విద్య, పరిశోధనలలో విద్యార్థులు పట్టుసాధించాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ జియోసైన్సెస్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు అండ్ శ్రీ ఎం.వి.జి.సుబ్రహ్మణ్యం మెమోరియల్ లెక్చర్ సిరీస్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. శనివారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జియోసైన్సెస్ విభాగాధిపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అధ్యక్ష్యత వహించి వివరాలను తెలియజేసారు. హైడ్రోకార్బన్‌ల అన్వేషణలో మైక్రోపాలియోంటాలజీ అప్లికేషన్ నైపుణ్యంపై మెమోరియల్ లెక్చర్ సీరీస్ ను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలు, జియోలాజికల్ ఫీల్డ్ డేటా సేకరణ, మ్యాప్‌ల తయారి మరియు ఎండోమెంట్ అవార్డ్స్ మరియు మెరిట్ సర్టిఫికేట్‌లను అందజేస్తామన్నారు. జియోసైన్సెస్ లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు మెమోరియల్ అవార్డులను అందజేస్తున్నామన్నారు. ఓ.ఎన్.జి.సి చెన్నై పూర్వ చీఫ్ జియోలజిస్ట్ డా.ఎ.నల్లప్ప రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు శాస్త్రరంగంలో అందించిన సేవలను ప్రశంసించారు. ఆయనతో ఉన్న అనుభవాలను, వృత్తిపరంగా చేసిన కృషిని ప్రస్తావించారు. గొప్ప సైంటిస్ట్ గా, మానవతావాదిగా గుర్తింపు పొందారని తెలిపారు. డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు మెమోరియల్ అవార్డును అందుకుంటున్న విద్యార్థులు, ఆయన్ను అనుసరిస్తూ సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఉండవల్లి రవికుమార్ మాజీ-డైరెక్టర్, జి.ఎస్.ఐ & సెక్రటరీ, ఓఎస్ జియో-ఇండియా మాట్లాడుతూ ఆచార్య మహదేవన్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ప్రొఫెసర్ మహదేవన్ ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని శాస్త్ర రంగంలో విద్యార్థులు రాణించాలన్నారు. గోదావరి జిల్లాల్లోని జియోపర్యాటక ప్రాంతాలను వాటి ఔనత్యాలను తెలియజేసారు. ప్రొఫెసర్ మహదేవనన్స్ స్టూడెంట్స్ అండ్ ఎడ్మిరెడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు చేస్తున్నామన్నారు. ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ డిపార్టమెంట్ ఆఫ్ జియోసైన్సెస్ వారు నిర్వహిస్తున్న చక్కని కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. జియోసైన్సెస్ లో ఉన్నత స్థానాలను అధిరోహించిన లెజెండ్స్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు విద్యాలో రాణించాలని సూచించారు. తరువాత డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు మెమోరియల్ అవార్డ్స్ అండ్ మెరిట్ సర్టిఫికెట్స్ లను మొదటి సంవత్సరం సబ్జెక్ట్ లో మొదటి స్థానం కుడిపూడి శ్రీసంధ్య, రెండవ స్థానం తిక్కా చరిష్మానిధి, మాసా ఫెలోఫిల్ లో మొదటి సంవత్సరం టాపర్ కుడిపూడి శ్రీసంధ్యలకు అందజేసారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, డా. కె. వి. స్వామి, డా.కె.శామ్యూల్ పీటర్, డా.కె.సుధారాణి, డి.వి. తేజ, డా.ఎస్.వెంకటేశ్వరరావు, డా.అప్పారావు పాల్గొన్నారు.

Dr. DSN Raju & Sri. M.V.G.Subramanyam
MEMORIAL LECTURE SERIES &
SKILL DEV OPMENT PROGRAM
3rd July, 2023

సంపాదకీయం


ALLURI SITARAMA RAJU
1897 AD
Alluri Sitarama Raju

విప్లవాగ్ని

పారతంత్ర్యాపతితమైన భారతజాతిని ఉద్ధరించడానికి నడుంకట్టిన మహనీయులలో తొలి విప్లవ కిరణం. బ్రిటిష్ ప్రభుత్వాన్ని ధిక్కరించి దేశ ప్రజల బాగుకోసం దేశ సేవా దృక్పథంతో తీవ్రధ్వనితో విప్లవ శంఖం వినిపించిన ఆత్మ త్యాగైకశీలి అల్లూరి శ్రీరామరాజు.

తెల్లదొరల దమన నీతిని వ్యతిరేకించి మన్యసీమలో తూర్పు కొండమీద కనిపించిన ఆకుపచ్చని సూర్యోదయం ఆయన.

'నీ నివాస ప్రాంతాన్ని ప్రేమించు అదే నీ దేశభక్తికి దారి' అంటారు కొరియానేత. శ్రీరామరాజు చేసినదదే. నిబద్ధతగల విప్లవకారులకి చావు, బ్రతుకు రెండు వేరు కాదు. ఒకటే! నదీ, సాగరము అనేవి రెండూ వేరు అంశాలు కావు. రెండు ఒక్కటే! అంటారు ఖలీల్ జిబ్రాన్.

భారత దేశ చరిత్ర పుటల్లో ఆయనది గ్లోరియస్ రివల్యూషన్. గిరిజనభ్యుదయ విప్లవకారుడై కొండలలో ఆవరించుకొని ఉన్న చిమ్మ చీకటిలో చిరుకాంతి. మన్య ప్రజల పట్ల శ్రీరామరాజుకి కలిగిన దయామయ భావన. అతనికి గల సేవా సంభావన. ఇదే ఆయన విప్లవానికి ప్రచోదన. ఆయన జీవనశైలి యోగం. విప్లవం ఆయనకు దైవనియోగం.

విప్లవం అంటే మార్పు. విప్లవం అంటే క్రాంతి. శ్రీరామరాజు లేదంటే సీతారామరాజు ఒక విప్లవం! ఒక నమ్మకం! ఒక చరిత్ర! అటువంటి వీరుడికి మరణం లేదు. విప్లవానికి అంతం లేదు. ఈ ప్రపంచంలో కొందరే కారణజన్ములవుతారు అటువంటి వారిలో సీతారామరాజు ఒకరు.

గోదావరి జిల్లాలలో ముప్పది అడుగుల ఆయన స్మృతి చిహ్నం నిరంతరం విప్లవ చైతన్యాగ్నికిప్రతీక. స్వాతంత్రోద్యమానికి పునాదిరాయి.

పునాదిరాళ్లు ఎప్పుడూ భవనాన్ని చూడలేవు. కానీ ఆ భవనం ఆ పునాదిరాళ్ల మీదే నిలబడి ఉందనేది సత్యం!

డేటా ఎనలిటిక్స్ పై అవగాహన పెంచుకోవాలి

ANDHRA PRADESH HIGHER EDUCATION PLANNING BOARD
REGIONAL CLUSTER OF GODAVARI DISTRICTS
AKNU COLLEGE OF ENGINEERING

REGIONAL CLUSTER OF GODAVARI DISTRICTS
ADIKAVI NANNAYA UNIVERSITY
AKNU COLLEGE OF ENGINEERING
NATIONAL WORKSHOP ON
Chief Guest
Prof. K. Padma Raju
Vice Chancellor, AKNU
Convenor
Dr. P Venkateswara Rao
Principal, AKNUCE

27.06.23 (మీడియాసెల్)
డేటా ఎనలిటిక్స్ పై అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు డేటా ఎనలిటిక్స్ పై పట్టు సాధించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. మంగళవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నేషనల్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు ఇంటర్ - ఇన్స్టిట్యూషనల్ రీజినల్ క్లస్టర్ ఆఫ్ గోదావరి డిస్టిక్స్ సహకారంతో డేటా ఎనలిటిక్స్ నేషనల్ వర్క్ షాప్ ను వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో సమాచార విశ్లేషణకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. సమర్థవంతమైన డేటా సహాయంతో పారదర్శకమైన పరిపాలనను అందించవచ్చునని అన్నారు. కీలక నిర్ణయాలు తీసుకోవడానికి, చక్కని పరిపాలన అందించడానికి డేటా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డేటా ఎనలిటిక్స్ పై ఇంజనీరింగ్ విద్యార్థులు పట్టు సాధించాలని అన్నారు. తరువాత రిసోర్స్ పర్సన్స్ గా ఎన్.ఐ.టి. ఆంధ్రప్రదేశ్ సి.ఎస్.ఈ విభాగాధిపతి డా.కె.హిమబిందు, జె.ఎన్.టి.యు.కె. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ కాకినాడ ప్రిన్సిపాల్ డా.ఎం.కమలకుమారి, నన్నయ యూనివర్సిటీ ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్ లు హాజరై డేటా ఎనలిటిక్స్ పై సమగ్ర సందేశాలను అందించారు. వక్తలు డేటా ఎనలిటిక్స్ యొక్క ప్రాముఖ్యాన్ని, అప్లికేషన్‌లు మరియు డేటా అనలిటిక్స్ యొక్క అనేక అంశాలలో లోతైన అంతర్దృష్టుల గురించి వారి జ్ఞానాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ కోఆర్డినేటర్ యూనివర్సిటీ హయర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ ఆచార్య కె.రమణేశ్వరి, కన్వీనర్ ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, కోకన్వీనర్స్ గా ఎ.ఎం.శిరీష, డి.దాసు, సిఎస్ఇ విభాగాధిపతి డా.బి.కెజియారాణి, వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ పరీక్షలో ర్యాంక్ సాధించిన తనూజ

తాడేపల్లిగూడెం
ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్యాంపస్, ఫార్మసీ విభాగం థర్డ్ ఇయర్ విద్యార్థిని కె.తనూజ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్ (GPAT)లో ఆల్ ఇండియా ర్యాంక్ 3522తో అర్హత సాధించి 94.32 స్కోర్‌ను సాధించింది. ఫార్మసీ అధ్యాపకుల సహకారంతో తనూజ కృషి మరియు పట్టుదలతో జ్ఞానాన్ని మెరుగుపరచుకుంది. ఈ విషయంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు ఆమెను అభినందించారు. మరియు ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. కె. శ్రీ రమేష్ GPATలో విజయం సాధించిన తనుజకు, ఫార్మసీ అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫార్మసీ కోర్స్ కోఆర్డినేటర్ డా.హీరా బట్టు, అధ్యాపకులు కె.నిత్యానంద్ రెడ్డి, శ్రీమతి ఎస్. లిఖిత మరియు శ్రీమతి పి.అరుణ తనూజకు శుభాకాంక్షలు తెలియజేశారు.



మంచిమాట

నువ్వు గెలిచేవరకూ
నీ కథ ఎవరికీ అవసరం లేదు
ఎవరూ వినిపించుకోరు కూడా
నీ కథ ఎవరికైనా చెప్పాలన్నా
వినాలన్నా
ముందు నువ్వు గెలవాలి

కాకినాడ క్యాంపస్‌లో అత్యవసర చికిత్సపై అవగాహన



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ వారిచే నిర్వహించబడిన అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స ఏ విధంగా చేయాలి అనే అంశంపై అపోలో వారి "బిలియన్ హార్ట్స్ బీటింగ్" కార్యక్రమంలో భాగంగా అపోలో హాస్పిటల్ డాక్టర్ పి.రాజేష్ –ఎండి ఎమర్జెన్సీ మెడిసిన్ పిల్లల్ని ఉద్దేశించి అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా మనం ప్రాణాలను కాపాడొచ్చు అనే అంశం ప్రయోగాత్మకంగా హార్ట్ ఎటాక్, ఊపిరి సరిగ్గా ఆడక పోవడం యాక్సిడెంట్ జరిగినప్పుడు రక్తస్రావం ఆపడం మరియు అత్యవసర సేవల కోసం ఏ విధంగా స్పందించాలి పాములు విషపూరితమైన జంతువులు కరిచినప్పుడు చేసే ప్రాథమిక చికిత్స, కుక్కలు కరిచేటప్పుడు చేసే ప్రాథమిక చికిత్స, తేనెటీగల కాటుకి ఏ విధంగా స్పందించాలనే అంశాలపై ప్రయోగాత్మకంగా విద్యార్థులతో కూడా చేయించడం జరిగింది. క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.కమల కుమారి మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమం క్యాంపస్‌లో నిర్వహించిన అపోలో యాజమాన్యం వారికి విద్యార్థులకు క్షుణ్ణంగా విశదీకరించిన డాక్టర్ పి రాజేష్ కి, అపోలో సమన్వయకర్త వి. నాగార్జున మరియు ఎన్ఎస్ఎస్ అధికారులు డా.శ్రీదేవి, డా.నాని బాబులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కాకినాడ క్యాంపస్‌ను విజిట్ చేసిన వీసీ

SRI MALLADI SIVARAM NAICKER SEMINAR HALL
ADIKAVI NANNAYA UNIVERSITY
MSN CAMPUS, KAKINADA
NAAC B+, ISO 9001: 2015 and AICTE Recognized
Hearty Welcome To
Honorable Vice Chan
Prof. K. PADMA R

కాకినాడ అచ్చంపేట జంక్షన్ లో గల ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ ని ఉపకులపతి ప్రొఫెసర్ కె.పద్మరాజు సందర్శించారు. తొలుత క్యాంపస్ ద్వారం దగ్గర ఏర్పాటు చేసిన "ఐ లవ్ ఏ కే ఎన్ యు" గుర్తుని ఆవిష్కరించిన పిదప ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఎంఎస్ఎన్ క్యాంపస్ మహనీయులు మరియు స్థల దాత శ్రీ సత్య లింగ నాయకర్ మంచి ఆశయంతో ఏర్పడిందని, 50 ఎకరాలు కలిగిన ఈ ప్రాంగణంలో రాబోవు కాలంలో విభిన్న కోర్సులను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే క్యాంపస్ లో ఒక జాతీయ స్థాయిలో విభిన్న మౌలిక సదుపాయాలు కలిగిన క్రీడా ప్రాంగణాన్ని మరియు ఇండోర్ స్టేడియాన్న ఏర్పరిచేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జగనన్న విద్యా దీవెన లాంటి పథకాలు ఇలాంటి యూనివర్సిటీ సంబంధిత కళాశాలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. దీన్ని ఉపయోగించుకొని విద్యార్థుల అడ్మిషన్ సంఖ్యను పెంపొందించుకోవాలన్నారు. అలాగే మారుమూల ప్రాంతాల నుండి ఈ కళాశాలను చేరడానికి బస్సు సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. కాకినాడ స్థానికంగా పుట్టి పెరిగిన నన్నయ యూనివర్సిటీలో పనిచేయడం, ఈ ప్రాంత విద్యాభివృద్ధికి కృషి చేయడానికి నిజంగా ఒక మంచి అవకాశం గా భావించి తగు విధంగా కృషి చేస్తాను అని పేర్కొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతూ : ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ డా.ఎం.కమల కుమారి, ప్రొఫెసర్ ప్రశాంతిశ్రీ, డా.ఎం. పోచయ్య తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో కలిసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా అమూల్యమైనదని దానిని ఇలాంటి ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన కళాశాలలో చదువుతూ మంచి భావాలను ఏర్పరచుకుంటూ మనోధైర్యంతో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలను చేరవలసిందిగా తన అధ్యాపక జీవితంలో జరిగిన కొన్ని ఉదాహరణలు పేర్కొంటూ తన భావాలను విద్యార్థులతో పంచుకున్నారు.

అధ్యాపకులతో మాట్లాడుతూ... అధ్యాపకులు ఎప్పుడు విద్యార్థుల యొక్క భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని వారికోసం వారు ఈ ఎం ఎస్ ఎన్ క్యాంపస్ లో చదవడం వల్ల ఉన్నత స్థాయికి ఎదిగి భవితరాల్లో మంచి స్థానాల్లో గుర్తింపు పొందడానికి తగిన కృషిని గురువుగా మన మీదే బాధ్యత ఉంటుంది అని, అలాగే మంచి రీసర్చ్ జర్నల్స్ ని పబ్లిష్ చేయడం ద్వారా అధ్యాపక వృత్తిలో మరిన్ని శిఖరాలు అధిరోహించడానికి అవకాశాలు ఉన్నాయని నిబద్ధతతో పనిచేసే అధ్యాపకులకు వృత్తిపరమైన అభివృద్ధికి తాను ఇప్పుడు సహకరిస్తానని పేర్కొన్నారు.

విప్లవ వీరుడు అల్లూరి జయంతి

(జూలై 4)



భారత స్వాతంత్ర్య చరిత్రలో తిరుగులేని ఒక మహోన్నత శక్తి ,పోరాటయోధుడు, విప్లవ మన్యం వీరుడు,అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు విశాఖ జిల్లా పాండ్రంగి గ్రామంలో 1897 జూలై 4న జన్మించారు. సీతారామరాజు తెలుగు ప్రజల స్వాతంత్ర్య కాంక్షకు, పౌరుషానికి,దేశభక్తికి, త్యాగశీలతకు నిలువెత్తు నిదర్శనం. 1905 వందేమాతరం ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న రోజుల్లో తండ్రి లేని బిడ్డగా నరసాపురం,భీమవరం రామచంద్రపురం,కాకినాడ, విశాఖలో రామరాజు విద్యాభ్యాసం కొనసాగింది. అయితే చదువు పట్ల అంతగా ఇష్టం చూపించని రామరాజు గుర్రపుస్వారీ, యోగ,సంస్కృత కవిత్వం, నాటకాల పట్ల అమితాసక్తి కలిగి ఉండేవారు. 16 ఏళ్లు నిండేసరికి ఆధ్యాత్మికం వైపు అడుగులు వేస్తూ కృష్ణదేవి పేట సమీపంలో ధారకొండ ను తపోస్థలంగా స్వీకరించారు. ఆధ్యాత్మిక సాధువుగా కాశీ,హరిద్వార్ బ్రహ్మకపాలం వరకు 200 మైళ్ళు కాలినడకన నడిచారు. ఆనాటి విప్లవ వీరులకు స్థావరమైన చిట్టగ్యాంగ్ ను పర్యటించి పృథ్వీసింగ్ వంటి విప్లవ వీరులతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

జ్యోతిష్యం,మూలికా వైద్యం మంత్రశాస్త్ర విద్యలతో పాటు రామాయణం, మహాభారతం, భగవద్గీతలను నిత్యపారాయణం చేసేవారు. 1917-1922 లో అన్యం పుణ్యం ఎరుగని అమాయక మన్యంప్రజలను కష్టాలపాలు చేస్తున్న బ్రిటీష్ వారిని ఎదుర్కొని మన్యం ప్రజలపట్ల ఆరాధ్య దైవంగా మారారు. గేరెల్లా యుద్ధంలో ఆరితేరి అనితర అసాధ్యమైన రీతులతో బ్రిటీష్ వారికి సింహ స్వప్నంగా మారారు. మాతృభూమిని బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కలిగించాలనే ఉద్దేశంతో మన్యంవీరులతో చిన్నపాటి సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ వారిని ఎదుర్కొన్నారు. తన 19వ ఏట భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని గాంధీజీతో తమ అభిప్రాయాలు పంచుకున్నారు. అక్కడ గాంధీ ఆదేశాలతో మన్యం ప్రజలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ స్వయం ఉపాధిని కల్పించేవారు. బ్రిటీష్ వారితో నిరంతరం పోరాడడానికి వీలుగా ఆయుధాల కోసం 1922 ఆగస్టు 22న చింతపల్లి,23న కృష్ణదేవి పేట, అక్టోబర్ 16న అడ్డతీగల, అక్టోబర్ 19న రంపచోడవరం పోలీస్ స్టేషన్ లపై దాడి చేసి ఆయుధాలను దోచుకున్నారు. అయితే రామరాజుకు అండగా నిలిచిన అగ్గిదొర 1924 మే 6న నిర్బంధం,జూన్ 10న గంటందొర మరణం రామరాజును కలిచివేసాయి. రామరాజును పట్టుకోవడానికి 1922-24 మధ్య సుమారు 40 లక్షలు ఖర్చు పెట్టడంతో కొంతమంది స్వార్థపరుల ఆలోచనలతో 1924 మే 7న అల్లూరిని మేజర్ గుడాల్ నిర్బంధించి నిర్బంధించి కొయ్యూరులో కిరాతకంగా కాల్చి వేశారు. తన పోరాటాలతో ఎంతో మందికి స్ఫూర్తి కలిగించిన ఈ విప్లవవీరుడు 27 ఏళ్లకే అమరులయ్యారు. భారతమాత స్వాతంత్ర్య కాంక్షకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన అల్లూరి..భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి వీరులకు మార్గదర్శకంగా నిలిచారు.

గత ఏడాది అల్లూరి 125వ జయంతి సందర్భంగా ఆయన పోరాటకాంక్షకు నిదర్శనంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన 30 అడుగుల కాంస్య విగ్రహం తెలుగు జాతికి, దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. చరిత్రలో కొద్దిమంది వ్యక్తులు అరుదుగా పుడతారు అందులో మన అల్లూరి సీతారామరాజు ఒకరు అనడంలో ఎటువంటి సందేహం లేదు.

– బి.సుశాంత్ కుమార్

ఏపి ఉన్నతవిద్యా ప్రణాళిక సమావేశాలు

01.07.23 (మీడియాసెల్)

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు ఐదో సమావేశాలు జే.ఎన్.టి.యూ కాకినాడలో శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని యూనివర్సిటీల ఉపకులపతులతో రెండు రోజులు జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) చైర్మన్ ఆచార్య ఎం. జగదీష్ కుమార్ హాజరయ్యారు. రాష్ట్ర ఉన్నత విద్య ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఐఎఎస్., రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ ఆచార్య కె.రామ్మోహనరావు, కళాశాల విద్య కమీషనర్ పోలా భాస్కర్, నన్నయ వీసీ ఆచార్య కె.పద్మరాజు, జె.ఎన్.టి.యు.కె వీసీ ఆచార్య జీవీఆర్ ప్రసాదరాజు మరియు ఆయా విశ్వవిద్యాలయాల వీసీలు పాల్గొన్నారు.

IISER
Hearty Welcome to
5TH MEETING OF
AP HIGHER EDUCATION PLANNING BOARD
(APHEPB)

Hearty Welcome to
5TH MEETING OF
AP HIGHER EDUCATION PLANNING BOARD
ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION
ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHE
AP HIGHER EDUCATION PLANNING BOAR

ADMINISTRATIVE OFFICE